ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్

సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, వామపక్ష రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ వల్ల కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభం తప్ప రైతులకు వ్యవసాయ కూలీలకు కార్మికులకు రైతాంగానికి ఒరిగేది ఏమీలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను నిరసిస్తూ శనివారం స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ వల్ల ఊక దంపుడు తప్ప సామాన్య ప్రజలకు ఏమి లాభం లేదని గురువారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు ఏమాత్రం లాభంలేదని ఈసందర్భంగా తెలియ జేసారు. కొత్త పథకాలు ఏవి లేవని, ఆదాయ పన్ను స్లాబలు యధాతధంగా ఉన్నదని పాత స్కీం లే తప్ప కొత్త స్కీం లు లేవన్నారు. రైతుకు సంబంధించిన పీఎం కిసాన్ సాయం కూడా పెరగలేదని, ఆహారం ఎరువులు రాయితీల్లో 8% తగ్గిందని, నిత్యవసర వస్తువులు రేట్లుతో పాటు పెట్రోలు డీజీలు గ్యాస్ రేట్లు కూడా తగ్గే పరిస్థితి లేదన్నారు. విద్య, వైద్య రంగానికి కూడా నిధులు కుదింపు జరిగిందన్నారు. రాష్ట్రాలకు నిధులు కేటాయింపు కూడా కుదింపు జరిగిందని, ప్రత్యేక హోదా గాని విభజన హామీలు గాని సంబంధించి ఒక్క మాట కూడా ఆడక పోవడం చాలా అన్యాయమన్నారు.రైతులకు సంబంధించిన ఎరువులు విత్తనాలు సబ్సిడీలు గురించి గానీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోగాని ఈ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కనీసం బడ్జెట్లో ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం చాలా అన్యాయమన్నారు. వ్యవసాయ కూలీలకు కార్మికులకు రైతాంగానికి ఎటువంటి లాభ దాయకం లేకుండా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ కోర్పోరేట్లకే తప్ప ప్రజలకు ఉపయోగం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే దేశ భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, సిపిఐ నాయకులు టి.తిరుపతిరావు, రాము, గోపి తదితరులు పాల్గొన్నారు.

పలాస: బీజేపీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభం చేకూరుతుందే తప్ప రైతులకు వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఒరిగేదేమీ లేదని వామపక్ష నాయకులు అన్నారు. శనివారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద వామపక్ష రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను ధగ్ధం చేసారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు చాపర వేణుగోపాల్, కోనారి మోహనరావు, మద్దిల రామారావు, గోరకల బాలకృష్ణ, బొడ్డు వాసుదేవ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు ఏమాత్రం లాభం లేదని కొత్త పథకాలు ఏవి లేవన్నారు. ఆదాయపన్ను స్లాబలు యధాతధంగా ఉన్నదని పాత పథకాలే తప్ప కొత్త పథకాలు లేవని, అలాగే రైతులకు సంబంధించిన పీఎం కిసాన్ సాయం కూడా పెరగలేదని ఆహారం ఎరువులు రాయితీల్లో 8శాతం తగ్గిందని అన్నారు. నిత్యవసర

వస్తువులు రేట్లతోపాటు పెట్రోలు డీజీలు గ్యాస్ రేట్లు కూడా తగ్గే పరిస్థితిలేదని అలాగే విద్య :వైద్య రంగానికి కూడా నిధులు కుదింపు జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలకు నిధులు కేటాయింపులో కూడా కుదింపు జరిగిందని ప్రత్యేక హోదా గాని విభజన హామీలకు సంబంధించి ఒక్క మాట కూడా ఆడకపోవడం చాలా అన్యాయ మన్నారు. అలాగే రైతులకు సంబంధించిన ఎరువులు విత్తనాలు సబ్సిడీలు గురించి గానీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. వీటి గురించి కనీసం బడ్జెట్లో ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం చాలా అన్యాయమని వ్యవసాయ కూలీలకు కార్మికులకు రైతాంగానికి ఎటువంటి లాభదాయకం లేకుండా ఉందని,ఈ బడ్జెట్ కేవలం కార్పోరేట్లకే తప్ప ప్రజలకు ఉపయోగంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రవి, జి.వాసు బొడ్డు విజయ, పిన్నింటి నాగేశ్వరరావు, కోనారి ఈశ్వరమ్మ, పోతనపల్లి బాలరాజు, రాపాక మాధవరావు. బర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: అధికారులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియాలతో కలిసి జిల్లా అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల విధులు ఉంటాయన్నారు. ప్రస్తుతం శాఖా పరమైన పనులు ఉంటాయన్నారు. అందరూ చురుకుగా ఉంటూ పని చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని

చెప్పారు. శాఖాపరమైన విధులతోపాటు రానున్న ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సంసిద్ధతతో ఉండాలన్నారు. సిబ్బందిని అప్రమత్తతో పని చేయించాలని, అంతా కలసి ఒక టీంగా పని చేయాలని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎన్నికలు జరుగనున్న సందర్భంగా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అటవీ శాఖ అధికారి నిషా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జడ్పీ సీఈవో వెంకటరామన్, డిపిఓ రవి కుమార్, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, డిఆర్డిఎ పిడి విద్యా సాగర్, డ్వామా పీడీ చిట్టిరాజు, డిటిసి చంద్ర శేఖర్ రెడ్డి, ఎపిసి జయ ప్రకాష్, మైన్స్ డిడి సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, అరసవల్లి సూర్య నారాయణ స్వామి దేవస్థానం ఈవో హరి సూర్య ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా చేనేత శాఖ అధికారి ధర్మారావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లాను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి బొడ్డేపల్లి రాజగోపాలరావు

రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆశయాలను నెరవేరుస్తాం, జిల్లాను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి బొడ్డేపల్లి రాజగోపాలరావు అని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వంశధార ప్రాజెక్టుకు 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా బి.అర్ అర్ వంశధార సర్కిల్ కార్యాలయంలో బొడ్డేపల్లి రాజగోపాలరావు కాంస్య విగ్రహాన్ని శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార కాలువను తెచ్చి జిల్లాను సస్యశ్యామలం చేశారని, అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహావిష్కరణ చేసుకోవడం జిల్లా ప్రజలకు, తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన కోరుకున్నట్టు గానే దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టు రెండవ దశకు శ్రీకారం చుట్టి చరిత్రలో నిలిచారని చెప్పారు. ఒడిశాతో ఉన్న జల వివాదాన్ని తీర్చేందుకు స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెళ్లారని, ట్రిబ్యునల్ సైతం అనుకూలమైన తీర్పు ఇచ్చినప్పటికి వంశధార ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించుకోలేక పోయామని, గొట్టా బ్యారేజ్ వద్ద త్వరలోనే ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి జిల్లా వాటాగా ఉన్న 19 టీఎంసీల నీటిని వినియోగించుకుంటామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ జిల్లా రైతాంగానికి సాగునీరు ఇచ్చిన వంశధార ఇంజనీరింగ్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ

జేస్తున్నామన్నారు. వంశధార రిజర్వాయర్ ను పూర్తిగా వినియోగంలోనికి తీసుకువస్తే కృష్ణా, గోదావరి నదులు పరివాహక ప్రాంతాల రైతాంగంతో సమానంగా ఉండగలుగు తామని అన్నారు. కార్యక్రమంలో వంశధార ఎస్ఈ డోల తిరుమలరావు, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, రైతు కమిషన్ సభ్యులు గొండు రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1 నుండి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో 85 పరీక్ష కేంద్రాలు, హాజరుకానున్న 45,702 మంది విద్యార్థులు
- జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఇంటర్మీడియట్ పరీక్షలకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు, ప్రాక్టికల్స్ జరుగనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ ఒకేషనల్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుండి జరుగుతాయని ఇంటర్మీడియట్ జనరల్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో 45,702 మంది విద్యార్థులు కానున్నారని, ఇందులో ఇంటర్మీడియట్ జనరల్ 43071, ఒకేషనల్ 2631 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. మొదటి సంవత్సరం 19937 మంది, రెండవ సంవత్సరం 25765 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. ఇన్విజిలేటర్లు 1600 మంది, సిసి కెమెరాలు 1480 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 85 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 నుండి మార్చి 20వ తేదీ వరకు ఉంటాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఏ విధమైన అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎఎస్పీ విఠలేశ్వరరావు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద అదనంగా పోలీసు బందోబస్తు అవసరమైతే తెలియజేయాలన్నారు. ఎస్కార్ట్ అవసరమైనా తెలపాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని వివరించారు. డిఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా శాఖ నుండి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆర్ఐఓ దుర్గారావు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల ఏర్పాట్లు, తదితర వాటి గూర్చి వివరించారు. ఆర్టీసి పిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం బస్సు లు బాగానే ఉన్నాయని, అవసరమైతే మరిన్ని బస్సులు నడుపుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి కె. ప్రకాశరావు, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, ఆర్టీసి నుండి పిఆర్ఓ శ్రీనివాసరావు, వైద్య శాఖ నుంచి డాక్టర్ ప్రవీణ్, విద్యుత్, ఆయా శాఖల అధికారులు, సంబంధిత పరీక్షల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో రమణయ్య హత్యపై గ్రామంలో విషాదఛాయలు

విశాలాంధ్ర-నందిగాం: ఎమ్మార్వో మృతిపట్ల గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఒక్కసారిగా ఇక లేరని తెలిశాక గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు. విశాఖపట్నంలో హత్యకు గురైన ఎమ్మార్వో నందిగామ మండలం దిమ్మలాడ గ్రామానికి చెందిన రమణయ్య గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడు మాట్లాడుకొని ఉండేవారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అలాంటి సౌమ్యుడు పై హత్యకు పాల్పడడంపై దుండగులను వెంటనే శిక్షించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

క్రీడా బకాయిలను చెల్లించాలి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరఫున అంతర రాష్ట్ర క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు బకాయిలను చెల్లించాలని పలువురు విద్యార్థులు ఫోన్ ఇన్ లైవ్‌లో కోరారు. వర్సిటీలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమంలో ఫోన్ ఇన్ లైవ్‌లో బకాయిలు చెల్లించాలన్నారు సెమిస్టర్ పరీక్షలకు మునుపు వార్షిక డిగ్రీ పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని పలువురు కోరారు వర్సిటీ అనుబంధ కళాశాలలో ఉద్యోగ మేళాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మరికొంతమంది విద్యార్థులు విన్నవించారు. వర్సిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరిట ప్రత్యేక చైర్ ను ఏర్పాటు చేయాలని పలు సంఘాల విజ్ఞప్తి చేశారు వర్సిటీ రిస్టార్ ప్రొఫెసర్ బిడ్డికి అడ్డయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ రావు సి డి సి డిన్ ప్రొఫెసర్ పీలా సుజాత డీన్ డాక్టర్ ఎం.అనురాధ పాల్గొన్నారు.

బెంతు ఒరియాలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి: నియోజక వర్గంలో ఉన్న బెంతు ఒరియాలు సమస్యలు పరిష్క రించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్తు రామారావు బెంతు ఒరియా సామాజిక వర్గానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కవిటిలో బెంతు ఒరియా సామాజిక వర్గం చేపడుతున్నా రిలే నిరాహార దీక్షలో ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొని తన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మొత్తం 79 కులాలు జీవనం సాగిస్తున్నారని అన్ని కులాలకు న్యాయం జరుగుతున్న బెంతు ఒరియా సామాజిక వర్గానికి న్యాయం దక్కడం లేదని అన్నారు.గతాన్ని పరిశీలిస్తే 2004వ సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 12 కులాలను బీసీ ఏ లో చేర్చి అందరికీ న్యాయం చేశారని గుర్తు చేశారు.అప్పట్లో కూడా బెంతు ఒరియాలు సమస్య కు పరిష్కారం దొరకలేదని అన్నారు.ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మాణిక్యపురంలో బెంతు ఒరియా సామాజిక వర్గం కు హామీ ఇచ్చారని త్వరలో బెంతు ఒరియా సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఈనెల ఐదవ తేదీ నుండి జరగబోయే అసెంబ్లీలో బెంతు ఒరియా సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు,నియోజకవర్గ వైసిపి నాయకులు ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, పూడి నీలాచలం, శేషయ్య,బడ్డాయి మురళి, బెంతు ఒరియా కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం కాపు గోదాయవలస పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. అలాగే అకాడమిక్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఆయనతో పాటు స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అల్లిమెరకలో ఎలుగుబంట్లు కలకలం

హనుమాన్ ఆలయం వద్దకు చేరిన మూడు ఎలుగుబంట్లు

విశాలాంధ్ర-మందస: మండలం అల్లిమెరక గ్రామంలో శుక్రవారం రాత్రి ఎలుగుబంట్లు కలకలం రేపాయి. గురువారం వజ్రపుకొత్తూరు మండలం ఎం.గడూరు గ్రామానికి చెందిన నలుగురు పై ఎలుగుబంట్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన విధితమే. ఇది మరవక ముందే మరల అల్లిమెరక గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎలుగులు హల్ చల్ చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్థులు కొందరు ఈ దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.గ్రామీణ ఉద్యానం ప్రాంతంలో ఎలుగుబంట్ల సంచారం ఆందోళన కలిగిస్తుందని, అటవీ శాఖ అధికారులు రక్షణాత్మక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వైస్ఎంపీపీ లోతుగెడ్డ చొరవతో సిరుసువాడ రోడ్డుకు మోక్షం

విశాలాంధ్ర-కొత్తూరు : పరమ అధ్వాన్న స్థితిలోనున్న కొత్తూరు-సిరుసువాడ గ్రామ రహదారి పునర్ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు చొరవ చూపించి మండల పరిషత్ కు వచ్చిన 15 వ ఆర్థిక సంఘం నిధులు 30 లక్షల రూపాయిలు సిరుదువాడ రోడ్ పునర్ నిర్మాణానికి కేటాయించారు .పరమ అధ్వాన్నంగానున్న ఈరోడ్‌లో వెళ్ళాలంటే. వాహన దారులు నానాఇబ్బందులు పడేవారు. పైగా కొత్తూరులో వలు ప్రభుత్వ కార్యాలయాలు వెళ్లాలంటే ఈరోడ్ గుండా వెళ్ళాలి. ఈరోడ్ దుస్థితిపై సవివరంగా ఇటీవలే విశాలాంధ్ర పత్రికలో వచ్చిన కథనాలకు స్పందించి వైస్ ఎంపీపీ లోతుగెడ్డ, ఎంపీపీ సావిత్రి, పాలకమండలి సహకారంతో ఎంతో ప్రాధాన్యతగల సిరుసువాడ గ్రామ రోడ్ నిర్మాణానికి రూ.30 లక్షలు ఆర్థిక సంఘ నిధులు కేటాయించారు. ఎంతోకాలంగా గతుకులమయంగా ఉన్న ఈరోడ్డుతో ఇబ్బందులు పడుతున్న సిరుసువాడ గ్రామస్తులు రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఉదయనిధికి సమన్లు ఇవ్వడం సరైన చర్యే : బమ్మిడి విశ్వనాథం

విశాలాంధ్ర -పోలాకి: ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఉదయనిధి కరోనా కంటే హిందూ మతం ప్రమాదమని హిందూ మతంను డెంగ్యూతో పోల్చిన ఉదయనిధికి తమిళనాడు ప్రభుత్వం సమన్లు జారీ చేయడం సరైన చర్యే నని శ్రీరామయోగి ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం అన్నారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. నేడు ప్రపంచ దేశాలు భారతదేశ ఔనత్యాన్ని హిందూ విలువలను గౌరవిస్తున్న నేపథ్యంలో ఉదయనిది మాటలు క్షమించరానివని అన్నారు. భారతదేశం హిందూ దేశం గొప్పతనమును తెలియని వారికి తగిన బుద్ధి చెప్పాలని ఇటువంటి వారికి న్యాయస్థానం తగిన శిక్ష విధించాలని కోరారు.

అంకితభావంతో విధులు నిర్వహించండి

డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-నరసన్నపేట : ఉపాధిహామీ పథకం సిబ్బంది క్షేత్రస్థాయిలో అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా నాణ్యమైన పనులు జరిగి సుస్థిర ఆస్తులు ఏర్పడతాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టి రాజు ఆకాంక్షించారు. శనివారం ఆయన ఊర్లాం పంచాయతీ పరిధిలోని తోటల పెంపకం, గృహ నిర్మాణ పనులు, చెరువులో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పాటలు పెంపకం పై రైతులకు అవగాహన కలిగించాలని, ప్రత్యేకంగా మునగ చెట్ల పెంపకానికి ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనులు ప్రారంభించి నిర్దేశిత లక్ష్యాల మేరకు కూలీలకు ఉపాధిని కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గరిష్ట వేతనం కూలీలకు అందే విధంగా కొలతలపై వారికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. వందరోజుల 10 దినాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి వెంట ఏపీవో యుగంధర్, ఈసి అప్పలరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

జూనియర్ సవిల్ జడ్జి ప్రసన్న లత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాజీమార్గం ద్వారానే కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలని మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు, స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. అమె స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం న్యాయవాధులు, పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మార్చి 9వ తేదీన కోర్టులో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించటం జరుగుతుందని వీటిలో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తామని, న్యాయవాధులు, పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులు ముందుగానే కేసులను గుర్తించి కోర్ట్ వారికి తెలిపితే తదుపరి ప్రీ-లోక్ ఆదాలత్‌లో చర్చలు జరిపి రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎక్కువ సంఖ్యలో కేసులను రాజీ చేసుకొని జాతీయ లోక్‌ఆదాలత్‌ను విజయవంతం చేయాలని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. హరిప్రియ, న్యాయవాధులు పల్లి వాసుదేవరావు, వాన నేతాజీరావు, ఎండ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

భోజనాలు పెడతామని పిలిచి పార్టీ కండువాలు కప్పిన శిరీష

మంత్రి డా.సీదిరి ఆరోపణ

విశాలాంధ్ర -మందస : భోజనాలు పెడతామని పిలిచి టీడీపీ పార్టీ కండువాలు కప్పే స్థాయికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా దిగజారిపోయారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం ప్రగతి భవనంలో మందస మండలం చీపి పంచాయతీ గిరిజనులు తాము వైసీపీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. అనంతరం గిరిజనులకు వైసీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ చేసిన అభివృద్ధికి మేము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, జెసిఎస్ కన్వీనరు చింతాడ గణపతి, వైసీపీ నాయకులు సవర రాము, సవర చిరంజీవులు, సవర కామేష్, కూర్మారావు, కర్రి గోపాల్, నిరాకర్, బొడికారి దాలసరి, కొండమిర, చీపి గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి స్థలం కేటాయింపు

విశాలాంధ్ర-రణస్థలం : మండలం ముక్తుంపురం రెవెన్యూ పరిధిలో అంబేద్కర్ సామాజిక భవనం నిర్మించుటకు గానూ రణస్థలం మండలంలో ఉన్న దళితుల ఆకాంక్ష మేరకు. దువ్వాన అప్పలసూరి (టీచర్) కృషితో ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖకు 15 సెంట్లు స్థలాన్ని మంజూరు చేసినందుకు గానూ దళిత నాయకులు దువ్వాన అప్పలసూరి ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ స్థానిక శాసనసభ సభ్యులు గొర్లె కిరణ్ కుమార్‌ని, ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, టొంపల సీతారాం జెడ్పీటీసీ, మండల తహశీల్దార్, సనపల కిరణ్‌కుమార్‌ని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, దళితులందరూ అప్పలసూరి మాస్టార్ చేసిన కృషిపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. సింక అప్పారావు (కమ్మసిగడాం సర్పంచ్) నేతల కృష్ణ, దండాశి జాన్, యామల కృష్ణా, ప్రసాద్, లక్ష్మణ్, భూలోక, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో వైకాపా విఫలం

మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి

విశాలాంధ్ర -అరసవల్లి: ఉపాధి కల్పనలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫమైందని మాజీ ఎమ్మెల్యే, నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బగ్గు రమణమూర్తి ఆరో పించారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి జగన్ నిరుద్యోగు లను మోసం చేసారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీలేకపోయారని ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారో చెప్పా లని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మూడు డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేశామని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు సమిపిస్తున్నాయని, అందుకే డీఎస్సీ నోటిఫికేషన్ డ్రామాలాడుతు న్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించ కపోయినా గంజాయి, కల్తీ మద్యానికి మాత్రం బానిసలుగా మార్చే శారని ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల గాలు టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయన్నారు. వంశ ధార ప్రాజెక్ట్ పనులు టీడీపీ 93 శాతం వరకు పూర్తి చేసిందని, వైకా పా నేతలు మాత్రం అభివృద్ధి పనులు చేయకపోయినా చేసినట్లు చెప్పు కోవడంలో ముందుంటారని ఎద్దేవా చేసారు. విలేకరుల సమావే దేశంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బలగ ప్రహర్ష, గుర్రాల సుమంత్, ఐ.సంతోష్, ధర్మేంద్ర, ఇప్పిలి కిరణ్ పాలొన్నారు.

డీఎస్సీ పేరుతో నిరుద్యోగులకు నయవంచన

- ఇచ్చాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదని దగా డీఎస్సీ పేరుతో నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు నయవంచన చేస్తున్నారని ఇచ్చాపురం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ మండిపడ్డారు.ఈ మేరకు శనివారం రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు 50 వేల 8 వందల 92 ఖాళీలుంటే, 6 వేల 100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అని అన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని ఎద్దేవా చేశారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లు జగన్ చేసింది ఏంలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50వేల8 వందల92 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి కేవలం 6వేల 100 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లేలా బొత్సా కల్లబొల్లి మాటలు చెప్తున్నారని అన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో

24శాతం ఉందని తెలిపారు.యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా జగన్‌మోహన్ రెడ్డి మార్చారని అన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్గా గంజాయి ఉత్పత్తిలో నంబర్ వన్ గా రాష్ట్రాన్ని చేసి గంజాయాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్‌రెడ్డిదే అని అన్నారు. ఉద్యోగాలు,ఉపాధి కల్పించలేని ముఖ్యమంత్రి చేతగానితనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని అన్నారు.యువత రాష్ట్రంలో ఉంటే గంజాయి,కల్తీ మద్యం తాగి సైకోలుగా అవుతామన్న భయంతోనే యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస పోతున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చారని అన్నారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అని మండిపడ్డారు. అధికార వైకాపా నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులతో పాటు అధికారులు కూడా గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి పెడ్లర్ల అవతారం ఎత్తారని అందుకు నిదర్శనం 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్,మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కారని అన్నారు. ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారారని ఇంతకన్న దౌర్భాగ్యం ఏం ఉంటుందని అన్నారు. టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.అలాగే ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేయటం మన దౌర్భాగ్యం అని విద్యార్థుల జీవితాలతో జగన్ రెడ్డి ఆడుకుంటున్నారని అన్నారు. జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణం అయినా విషయమని అన్నారు.ఇలా చూస్తే ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మావా కాదు సైకో మామా అని ఎద్దేవా చేశారు. జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమే అన్నారు. విద్యా వ్యవస్థతో జగన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని సభ కోసం 5 లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌కి తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం పథకాలందించాలి

మత్స్యకార సంఘము నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : కేంద్ర ప్రభుత్వం హయాంలో మత్స్యకారులకు కావాల్సిన సబ్సిడీ పథకాలు అందిచాలని మత్స్యకార సంఘం నాయకులు సూరాడ ధనరాజు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, సూరాడ భీమారావు, వారాది చంటి, అల్ల దానేసు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2023-2024 బడ్జెట్‌లో మత్స్యశాఖకి సంబంధించి కేవలం 24.84 కోట్లు రూపాయిలు కేటాయించి మత్స్య కారులను తీవ్ర అన్యాయం జరిగిందనీ వారు అన్నారు. 2022-2023 బడ్జెట్ లో కూడా 17.1కోటి కేటాయించారని, మత్స్య కారులకి వర్తించిన ఇన్సూరెన్స్, సబ్సిడీతో రావల్సిన వలలు బోట్లు, తాళ్ళూ సకాలంలో రాకపోవడం జీవనో పాది కరువైందని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వ%శీ% నుంచి నిధులు తీసుకురావాలని, మత్యకారులును ఆదుకోవాలని వారు కోరారు.

మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ..!

స్థానిక టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు.. ధగా డీఎస్సీయని 50892 ఖాళీలు ఉంటే 6100 పోస్టులకే నోటిపికేషన్ ఇవ్వటం నిరుద్యోగులకు వంచించటమేనని స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మిలు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేకర్లుతో మాట్లాడారు. డీఎస్సీ పేరుతో ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జగన్‌రెడ్డి కొత్త డ్రామకు తెరతీశారని, నిరుద్యోగులకు మరోసారి వంచించిటానికి సిద్దమయ్యారన్నారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగున్నర ఏళ్ళుగా నిరుద్యోగులను మోసం చేస్తూవస్తూ కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రంలో 50892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తిస్తే ఇప్పుడు కేవలం 6100 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నిరుద్యోగల ఆశలపై నీళ్ళ చల్లేలా బొత్స కళ్లబొల్లిమాటలు చెబుతున్నారని, ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మోగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, 232 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. జగన్ నిర్వాకంతో దేశ వ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో మాత్రం 24శాతం ఉందని, యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని వారు ఏద్దేవా చేశారు.

ముఖ్యమంత్రికి తన ఆర్థిక బధ్రతపై ఉన్న శ్రద్ధ శాంతి భద్రతలపై లేదు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో శాంతి భద్రతలపై లేదని కోటబొమ్మాళి మండల టిడిపి నేతలు విమర్శించారు. విశాఖ జిల్లా కొమ్మాదిలో తహసీల్దార్ రమణయ్య హత్య దుర్మార్గమని, ఈ ఘటనే రాష్ట్రంలోని శాంతి భద్రతలు లేవని చెప్పడానికి అర్థం పడుతుందని అన్నారు. మండల మెజిస్ట్రేట్‌నే ఇంటిలోకి వెళ్లి హత్య చేశారటే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని, ప్రశాంతతకు నిలయమైన ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడు ఇలాంటి సాంస్కృతి లేదన్నారు. వైసీపీ వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివేందుల పంచాగం అమలు అవుతుందని వారు అన్నారు. గత ఐదేళ్ల నుంచి విశాఖను భూకబ్జాలను, ప్రజల ఆస్తుల విధ్వంసం, కమిషన్‌లు, సెటిలిమెంట్‌లకు అడ్డాగా మార్చారని, ప్రజలు, అధికారులపై బెదిరింపులు, ధౌర్జనాలు, దాడులు, హత్యలు, శిరోమండనాలు వైకాపా పాలనలో నిత్యకృత్యమయ్యాయన్నారు. ఇలా చెప్పుకుంటుపోతే వైకాపా అకృత్యాలు చేదతాడు అంతఅవుతాయని వీటన్నిటిని అంతమందించేందుకు ఓటుతోనే వేటు వేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నంబాళ్ళ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కర్రి అప్పరావు, గొండు లక్ష్మణరావు, సాసుమంతు అనందరావు, కోరాడ గోవిందరావు, హనుమంతు అప్పాలరాజు, ముత్తురాజు, పూజారి శైలజ, బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రమ్మ, బెండి అన్నపూర్ణ పాల్గొన్నారు.

మహిళలల పక్షపాతి సీఎం జగన్ : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్రంలో ఎక్కువ శాతం సంక్షేమ పథకాలు మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్నారని, సంపూర్ణంగా మన రాష్ట్ర మహిళలను లక్ష ధికారి చేయడమే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశ్యమని మనదేశం లో నెంబర్ 1 సీఎం జగన్ అని పాతపట్నం ఎమ్మెల్యేరెడ్డి శాంతి అన్నారు. శనివారం హిరమండలం మండల కేంద్రము లోని న్యూ బ్యారేజ్ సెంటర్ ఆవరణలో మండల మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన మండల స్థాయి వరుసగా నాల్గవ ఏదాది 'వైయస్ఆర్ ఆసరా' కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యురాలు రెడ్డిశాంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరుసగా నాల్గవ ఏదాది వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా మండల పరిధిలో 797డ్వాక్రా గ్రూప్ లకు సంబంధించిన 8434 మంది డ్వాక్రా మహిళలకు 4.22 కోట్లు ఆర్థిక సహాయ లబ్ది చేకూరిందని.. జగనన్న ప్రభుత్వం లో నాలుగు సార్లు ఆసరా క్రింద 16 కోట్ల 81 లక్షలు రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఆడబిడ్డ కు న్యాయం చేయాలని ఉద్దేశ్యం తో అమ్మ ఒడి, చేయూత, ఆసరా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అధిస్తూ వస్తున్నారని ,, నీతి నిజాయితీ, ఆడబిడ్డ లయందు ఆప్యాయత ,రాజకీయ పార్టీ లకు అతీతంగా పాలన ఇది కదా సీఎం జగన్ పాలన మళ్ళీ మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని సీఎం ను చేయాలని పిలుపు నిచ్చారు. మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నా యి పాతపట్నం నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా పోటీచేస్తున్నాను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే శాంతి పొదుపు సంఘాల మహిళలను అభ్యర్థించారు. టీడీపీ నాయకులు ఎన్నికల వేళ గ్రామాల్లో కి వస్తుంటారని టీడీపీ జనసేన పార్టీ లనునిలదీయండని ఎమ్మెల్యే శాంతి అన్నారు,, ఈకార్యక్రమంలో మండలవైస్సార్సీపీఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండలకన్వీనర్ ఎవి సురేష్, వైస్ ఎంపీపీ వి చిన్నారావు, గోళ్ళ నాగేశ్వరావు, అల్లు కృష్ణా రావు, వెలుగు సిబ్బంది 5 మండలాల ఎపిఎం లు, తదితర నాయకులు, కార్యకర్తలు, 7000 మంది డ్వాక్రా మహిళ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరెడ్డి శాంతిడ్వాక్రా మహిళలతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

'ఓట్ ఫర్ ఓపిఎస్‌కు హాజరు కావద్దు'

విశాలాంధ్ర-జలుమూరు: 'ఓట్ ఫర్ ఓపిఎస్‌కు హాజరు కావద్దు' విశాఖపట్నం జీవీఎంసీ వద్ద సిపిఎస్ రద్దుని కోరుతూ ఓట్ ఫర్ ఓపిఎస్ కార్యక్రమం ఉద్యోగ సంఘాలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ మేరకు జలుమూరు మండలం తిమడాం ఉన్నత పాఠశాల వద్ద శనివారం ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దవల సరస్వతికి పోలీసులు నోటీసు అందించారు. ఓట్ ఫర్ ఓపిఎస్ కార్యక్రమానికి అనుమతులు లేనందున హాజరు కావద్దని కోరారు.

మంత్రి ధర్మానను మర్యాదపూర్వంగా కలసిన కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావును శ్రీకాకుళం జిల్లా నూతన కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ శనివారం ఉదయం పెద్దపాడుక్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మంత్రికి వారు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో తలపెట్టిన ప్రభుత్వ ప్రధాన ఎజెండా కార్యక్రమాల గురించి వారి మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది. మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో కలెక్టర్ సతీమణి, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా కూడా ఉన్నారు.

దుర్గభవాని సన్నిధానం నిర్మాణంకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము బోరుభద్ర గ్రామములో నిర్మాణంలో వున్న శ్రీ దుర్గాభవాని సన్నిధానంకు బోరుభద్ర గ్రామానికి చెందిన లబ్బ సన్యాసి 5116 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. సన్నిధానం గురు భవాని కొప్పల రవి గురు భవానికి నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భవాని భక్తులు చింతాడ రేవంత్, చింతాడ దామోదర్, బుసకల సూర్య, కొప్పుల జోగారావు, అరవింద్ తదితర భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ ఆరాచకాలను చరమగీతం పాడండి

విశాలాంధ్ర-మందస: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను చరమ గీతం పాడండి అని పలాస నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ గౌతు శిరీషా అన్నారు. శనివారం మండలంలో పిడిమందస, మధ్య, దేవుపురం, నర్సింగిపురం, సొండిపూడి, పితాళొళి గ్రామాల్లో పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ పార్టీని గెలిపించాలని, టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భావన దుర్యోద, రట్టి లింగరాజు, సవర లఖియా, సవర చంద్రశేఖర్, సవర శంకర్, ఎం.చంద్రశేఖర్, జోగారావు, సవర లఖియా, విజయకాంత్, పున్నయ్య, సవర చంద్రశేఖర్, పాల్గుణరావులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లోనే ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం..!

విశాలాంధ్ర-మందస : మండలం పెద్ద కోస్టా గిరిజన గ్రామానికి చెందిన నిండు గర్భిణి కొంగర దమయంతి (22) కి శనివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది పెద్ద కోస్టా గ్రామానికి చేరుకొని గర్భిణీ స్త్రీ దమయంతి ని ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యలో పురిటి నొప్పులు అధికమై అంబులెన్స్ లోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. సాధారణ ప్రసవానికి సహకరించిన 108 సిబ్బంది సత్యం, వెంకట్రావు లతోపాటు ఆశా వర్కర్ లలితకు ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు మాకొద్దు

- ఆయన తీరుతో తరం చెడిపోతుంది : తల్లిదండ్రుల ఆవేదన
- పలుమార్లు ఉన్నత అధికారులు నోటీసులు : తీరుమారని హెచ్ఎం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆ ప్రధానోపాధ్యాయుడు వద్దని విద్యార్థులు ముక్తకంఠంతో రోదిస్తున్నారు. ఆ హెచ్ఎం తీరుతో చెడిపోతుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. నిత్యం ఈ ఉపాధ్యాయునితో ఏగలేక అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు మరోవైపు గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హెచ్ఎం వ్యవహార శైలిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు అసిస్టెంట్ కమిషనర్ లియాంక తాలీ ఖాన్ పాఠశాలను పరిశీలించి నివేదికను ఉన్నతా ధికారులకు అందించారు. పూర్వాపరాలు ఉన్నతాధికారులు పరిశీలించి అందించి నప్పటికీ క్రమశిక్షణ చర్యలు లేవు. ప్రస్తుత ఉప విద్య శాఖ అధికారి ఆర్ విజయ కుమారి పత్రికల్లో వచ్చిన కథనాలపై విచారణ జరిపి షో కాజ్ నోటీస్ అందిం చారు. ఆకసితో ఉపాధ్యాయులు ఇంక్రిమెంట్లుతో పాటు జనవరి నెల జీతాలను కూడా నిలుపు చేశారు. ఇన్నిసార్లు ఒకే వ్యక్తిపై ఫిర్యాదులు వస్తుంటే ఆయన మాన సిక స్థితి ఎలా ఉంటుందో అవగతం అవు తుంది. చినుకు చినుకు గాలి వానలా మారి శుక్రవారం ఈ వివాదం పాఠశాల తలుపులు మూసేసే వరకు వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని వెదులవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల వ్యవ హార శైలిపై అటు విద్యార్థులు గ్రామస్తు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఈ వివాదం మరింత ఉధృతం అయింది. దీంతో దళిత విద్యార్థులను దూషిస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. బల వంతంగా తనను ఇబ్బందులకు గురిచేసి పాఠశాల ఆస్తులను కొల్లగొట్టేందుకు కొంత మంది ఎత్తునిస్తున్నారని పోలీస్ స్టేషన్ ఫోన్ లో వివరించారు. గతంలోనూ ఈయనపై పలు ఫిర్యాదులు ఉన్నాయి.

– తగువు వెనుక కారణం... పాఠశాలకు వచ్చినది మొదలు వెళ్లే వరకు ఉపాధ్యాయులను విద్యార్థులను వేధిస్తుం టారని అపవాదు ఈ హెచ్ఎం పై ఉంది. పలుమార్లు విద్యార్థులు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించారు. పలు పత్రికల్లో వార్తా కథనాలు కూడా వెలువ డ్డాయి. ఆ సమయంలోనే ఆయనకు ఉన్న తాధికారులు నోటీసులు కూడా అందించారు. ఒక సందర్భంలో మహిళా ఉపాధ్యాయులను వేధించారన్న అంశంపై దిశ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో శాసన సభాపతి తమ్మినేని సీతారాం దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లగా శాఖా పరమైన తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. అప్పు డు ఆ సమస్య సద్దుమణిగింది. ఆ మిస తోనే ఎప్పటికప్పుడు వివాదాలు సృష్టిస్తూ వ్యాఖ్య లు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఆయ నపై ఫిర్యాదులు వచ్చే సమయంలో పాఠశా లకు సంబంధించిన అంశాలను అందులో జోడించి ఉన్నతాధికారులకు నివేదిస్తాడని స్థానికులు అంటున్నారు. శుక్రవారం కూడా పాఠశాల ఆవరణలోని చెట్లును కొడుతు న్నారని ఎంత చెప్పినా వినడం లేదని ఉన్న తాధికారుల వద్ద వివరించినట్లు తెలిసింది. ఇదిలావుండగా నాలుగో తారీఖు ఆదివారం 1976 బ్యాచ్ కి సంబంధించి పూర్వ విద్యా ర్థుల కలయిక ఉన్నందున పాఠశాల ఆవర ణను సుందరీకరణ చేస్తున్నట్లు స్థానిక సర్పం చ్ సురేష్ తెలిపారు. వివాదం జరుగుతుం దని తెలుసుకొని తాను వచ్చానని ఇరువు రిని సముదాయించి సమస్యను సద్దుమణి గెలా చేశానని సర్పంచ్ వివరించారు. అదే సమయంలో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువురిని వారించి సమస్య సద్దుమణి గేందుకు చర్యలు తీసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ నాడు నేడు పనులలో ప్రధానోపా ధ్యాయునితో తలెత్తిన వివాదం రోజురోజుకి రాజుకుంటుంది. గత ఏడాది పనులపై నియో జకవర్గ స్థాయి సమావేశంలో కూడా ఇదే అంశంపై అధికారులు పాలకవర్గం మధ్య వివాదం చెలరేగింది. ఆ సమయంలో జిల్లా ఉన్నతాధికారులు శాసనసభాపతి తమ్మినేని సీతారాం కూడా అక్కడ ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ విషయాన్ని పరిశీలించి సమన్వయంతో సమస్యను పరిష్కరించాల్సి వుంది.

అచ్చంనాయుడు సమక్షంలో టీడీపీలోకి చేరిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం నరసాపురం పంచాయతీలోగల పలు గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీలో చేరారు. చేరినవారిలో ఆనందపురం (యర్నాగులపేట) గ్రామానికి చెందిన దాసరి కిశోర్ (వైస్ సర్పంచ్), ఎర్నాగుల అప్పారావు, ఎర్నాగుల రామారావు, ఎర్నాగుల నాగేశ్వరరావు, ఎర్నాగుల చెంగళరావు, ఎర్నాగుల రామచంద్ర రావు, ఎర్నాగుల గోపి, ఎర్నాగుల ఆనందరావు, ఎర్నాగుల మన్మధరావు, ఎర్నాగుల వాసుదేవరావు, ఎర్నాగుల అనిల్, ఎర్నాగుల అజయ్ కుమార్, ఎర్నాగుల గణేష్, శిద్దా మోహనరావు, శిద్దా తులసీరావు, దాసరి రఘుపతిరావు, నల్లనాగుల ప్రసాదు, శిద్దా జగన్నాధం, సవ్వాన జగన్నాధం లతో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే చరణదాసుపురం గ్రామానికి చెందిన కటారి నరసింహులు, సదునపల్లి వెంకటరావు, చెన్నంశెట్టి రామన్న, చెన్నంశెట్టి రమేష్, చెన్నంశెట్టి రాములు, మొగలి రాములు, మొగలి అప్పారావు, తంగిళ్ల అప్పన్న, సదునపల్లి అప్పన్న, సదునపల్లి వీరాసామి, సదునపల్లి సాయి, చనిబోని మల్లేష్, సదునపల్లి మల్లేష్, గాది మల్లేష్ గార్లతో పాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి అచ్చెన్నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలము తెలుగుదేశం పార్టీ కోశాధికారి సవ్వాన ప్రసాదరావు, నరసాపురం ఎంపిటిసి మోడి రామచంద్రరావులు ఉన్నారు.

జగనే సరైన నాయకుడు

- సాధ్యం కాని కబుర్లు చెప్పను : ఎమ్మెల్యే కృష్ణదాస్
- మహిళలకు ఆసరాగా నిలిచాం అండగా ఉండండి : కృష్ణచైతన్య

విశాలాంధ్ర-పోలాకి: వేల కోట్ల రూపాయలకు జగనన్న వారసుడని, నిస్వార్థమైన సేవతో ప్రజల ముంగిట ఉన్నారని మళ్లీ జగనన్నకె ముఖ్యమంత్రిగా చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం మండలంలో గల గుప్పడిపేటలో వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో ప్రతి వ్యక్తి లబ్ధి పొందాలని అటువంటి ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. గ్రామ స్థాయిలో కొన్ని నిర్మాణాలు చేయమని గుత్తిదారులకు అప్పగించినట్లు వారు చేయకపోతే ప్రభుత్వంది తప్పానని ప్రశ్నించారు. దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 22 లక్షల 45 వేల కోట్ల రూపాయలు ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు చెప్పారు. గడిచిన14 సంవత్సరాలలో ఏమైనా అభివృద్ధి ఉందానని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదాని అన్నారు. సాధ్యం కానీ కబుర్లు చెప్పనని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిదారులకు మేలు చేసాం కులాలకు మతాలకు అతీతంగా గతంలో ఎప్పుడు జరగని విధంగా జగన్మోహన్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికలు సమీపిస్తు న్నాయి మాయ మాటలు చెప్పి ముందుకు వస్తున్న ప్రతిపక్షన్ని తరిమికొట్టాలని అన్నారు. చెప్పిన మాట చెప్పినట్లుగా చేసినా జగన్మోహన్ రెడ్డికె ఓటు అని అన్నారు. మి ఇంటి చుట్టూ వాలంటీర్ తిరగాలంటే జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయండి లేదా జన్మభూమి కమిటీలు చుట్టూ తిరగలంటే చంద్రబాబుకు ఓటు వేయండని అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు సున్న వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పిన మోసగాడు కాదనని అన్నారు. 2019 నుంచి మహిళ ఖాతా పుస్తకం చూసుకొని ఓటు వేయండని కోరారు. ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరెగినాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద లండ ఎర్రయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహించడం లేదని సచివాలయం నిర్మాణాలు చేపట్టడం లేదని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు కోట అప్పారావు, తాతారావు, వెలుగు పథకం అధికారి ఏరియా కోఆర్డినేటర్ కొండలరావు, ఏపీఎం రాజారావు, డాక్టర్ రత్నరాజు, స్థానిక సర్పంచ్ నందిపల్లి పైడితాత, ఎంపీటీసీ పైడమ్మ, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు, సత్తిబాబు, చింతాడ ఉమామహేశ్వరరావు, వెంకటరావు, పలువురు గ్రామం సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొలగించిన సీఎఫ్‌కు మళ్లీ నియామకం

అవినీతి సిఎఫ్‌కు వెలుగు అధికారి పెద్దపీట

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ పంచాయతీ పాలనాయుడుపేట గ్రామానికి చెందిన వెలుగు సీఫ్ డ్వాక్రా మహిళ బ్యాంక్ ఖాతాలు నుంచి పరపటి సుమలత 2,40,000 రూపాయిలు నగదు ఉపసంహరణ చేయడంతో గుర్తించిన వెలుగు అధికారులు ఆమెపై సస్పెండ్ వేటు వేశారు. పాలనాయుడు పేట సమైక్య సంఘంలో 10 లక్షల పైగా డ్వాక్రా మహిళలు బ్యాంక్ ఖాతా నుంచి ఉపసంహారం చేసిన కేవలం వెలుగు అధికారులు సీఎఫ్ తో కుమ్మక్కై రూ.2,40,000 మాత్రమే స్వాహా చేసినట్టు గుర్తించి, చేతులు దులుపుకున్నారు. అవినీతికీ పాల్పడిన సీఎఫ్ ను గత ఏడాది నవంబర్ 19 వ తేదీన విధుల నుంచి తొలగించినట్లు ఏపీఎం సూర్యనారాయణ తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పాలనాయుడుపేట గ్రామ సమైక్య సీఎఫ్ గా కొత్తవారిని నియమించకుండా తాత్సరం చేశారు . దీంతో తొలగించిన సీఎఫ్ వెలుగు ఏపీఎం సూర్యనారాయణ లక్షల రూపాయలకు అవినీతికి పాల్పడ్డారని కలెక్టర్ రేట్ లో స్పందనలో ఫిర్యాదు చేసారు. దీంతో వెలుగ అధికారులు సీఎఫ్ మధ్య అవినీతి బయటపడుతుందని ఉద్దేశంతో లోపాయికార ఒప్పందంతో రాజీ కుదుర్చుకున్నాని మండలంలో జోరుగా విమర్శలు వినిపిస్తున్నాయి. మళ్లీ సిఎఫ్ గా సుమలతను నియమించినట్లు గ్రూప్ సభ్యులు, బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లి ప్రచారం చేసుకుని చలామణి అవుతున్నారు. నౌపడా లో ఓ బ్యాంకు ముఖ్య అధికారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు వెలుగు అధికారులు ప్రచారం జరుగుతుంది. అవినీతికి పాలపడిన సీఎఫ్ కు మళ్లీ ఎలా నియమిస్తారంటూ గ్రామ సమైక్య సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్న గ్రామ సమైక్య సంఘంలో మళ్లీ సీఎఫ్ సుమలత అవినీతికి పాల్పడితె ఎవరు బాధ్యత వహిస్తారని వెలుగు అధికారులును ప్రశ్నిస్తున్నారు.

నా దృష్టికి రాలేదు : డిఆర్‌డిఎ పిడి విద్యాసాగర్... పాలవానిపేట గ్రామ సమైక పరపటి సుమలతను సీఎఫ్ గా నియమించినట్లు నా దృష్టికి రాలేదని డి ఆర్ డి ఎ, పిడి విద్యాసాగర్ అన్నారు. పై విషయమై విలేకరులు వివరణ కోరగా . అవినీతికి పాల్పడిన వ్యక్తిని మళ్లీ నీ నియమించడానికి నిబంధనలు ఒప్పుకోవనీ. దీనిపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటాం అని ఆయన చెప్పారు.

ఓటమి భయంతోనే తిలక్‌పై ఆరోపణలు

- ప్రజలకు సేవ చేయాలంటే భాష ముఖ్యంకాదు
- అచ్చెన్నాయుడుపై తీవ్రంగా విరుచుకపడ్డ వైఎస్సార్‌సీపీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటు ఇన్‌చార్జీగా పేరాడ తిలక్‌కు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రకటించటంతో తన అన్న కుమారుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఓడిపోతాడని తెలుకొని ఓటమి భయంతో ఏమి మాట్లాడాలో తెలియక టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మా నాయకుడు తిలక్‌పై ఆరోపణలు చేస్తున్నారని, మా నాయకుడుకు తక్కువ చేసి మాట్లాడితే ఊరికొనేందిలేదని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల విఫ్ బొడ్డు అప్పన్నలు తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వీరు విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మీ అన్న స్వర్గీయ ఎర్రన్నాయుడు ఎంపీగా గెలిచి ఢిల్లికి వెళ్ళినప్పుడు ఆయనకి హిందీ రాదని, అలాగే ప్రస్తుత ఎంపీ రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం ఎంపీ స్థానానికి మొదటి సారి పోటీ చేసినప్పటికీ జిల్లాలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో కూడా తెలియదని ఈ విషయం అచ్చెన్నాయుడు గుర్తుచేసుకోవాలని వారు సూచించారు. మన దేశం నుంచి ఇతర దేశాలకు వెళ్ళిన చాలా మందికి భాషరాదని కానీ అక్కడ వెళ్ళిన కొందరు ఆ దేశాలనే వేలుతున్నారని ఈ విషయం అచ్చెన్నాయుడుకు కూడా తెలుసునని వారు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే భాష ముఖ్యం కాదని, దమ్ము ఉండాలని, దమ్మున్న ప్రజానాయకుడు తిలక్ అని తెలుకొని శ్రీకాకుళం జిల్లా సమస్యలపై ఢిల్లీలో పోరాడగల నాయకుడని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి తిలక్‌ను ఎంపీగా కేటాయించారన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు ప్రజలు ఎలా ఉన్నారో, ఏమైపోయారో అచ్చెన్నాయుడుకు తెలియదని, ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు పర్యటిస్తున్నారని, గ్రామాల్లో టిడిపికి ప్రజలునుంచి ఆదరణ లేకపోవడంతో అచ్చెన్నాయుడుకు ఏమి మాట్లాడాలో తెలియక ఇలా మాట్లాడుతున్నారని గతంలో కూడా అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్నప్పుడు గవర్నను గంగిరెద్దులాటి వాడని, ఓ కార్యకర్తలో మాట్లాడుతూ పార్టీలేదు బొక్కలేదు ఇలాంటి మాటాలు చాలా సార్లు సహనం విజ్ఞత కోల్పోయి మాట్లాడారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, 2024 ఎన్నికల్లో అచ్చెన్నాయుడు పై దువ్వాడ శ్రీనివాస్, రామ్మోహన్‌నాయుడుపై తిలక్ గెలవటం ఖాయమని వీరు జోత్సం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ గద్దవలస నాగభూషనరావు, సర్పంచ్‌లు సంపతిరావు వెంకటరమణ, సుంకరి జనార్ధనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతు లక్ష్మణరావు, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో వ్యవస్థలు నాశనం

విశాలాంధ్ర-పలాస : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పాలనలో వ్యవస్థలు నాశనం చేశారని టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆరోపించారు. పలాస టీడీపీ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని, దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండడం జగన్మోహనరెడ్డి ఆరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటి వరకు అధికార నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు పోలీసులకు కూడా ఆ అక్రమ వ్యాపారంలోకి రంగ ప్రవేశం చేసే పరిస్థితికి తీసుకు వచ్చారన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఎపిఎస్పీ 3వ బెటాలీయన్ హెడ్ కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఇంతకన్న దౌర్భగ్యమేమి ఉంటుందన్నారు. రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టులుంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేనన్నారు. జనవరి 1న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని నాలుగున్నరేళ్లు జగన్ చేసింది ఏమి లేదన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఎపిలో 24శాతం ఉందన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆడుకుంటున్నారని, ఇది దారుణమని ఆరోపించారు

తహశీల్దార్ హత్య బాధాకరం: తక్కువ కాలంలో నియోజవకర్గంతో ఎంతో సన్నిహితంగా ఉన్న రమణయ్య కిరాతుకుల దాడిలో హత్యకు గురవ్వడం బాధాకరమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో అధికారులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తోటి ఉద్యోగ హత్య చేయబడితే రెవిన్యూ ఉద్యోగులు నోరు విప్పకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రమణయ్య హత్యపై ప్రభుత్వాన్ని నిలదీయకపోతే రేపు మరో ఉద్యోగి ఈ కిరాతకులు చేతిలో బలికాక తప్పదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుమల భక్తులకు సౌకర్యాలు పెంచాలి

టిటిడి ఈఓను కోరిన భక్తుడు అప్పన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : శ్రీవారి దర్శనార్థమై వచ్చే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, తిరుమల కొండపై భక్తులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని టీటీడీ కార్యనిర్వహణాధికారి(ఈ.ఓ) ఏ.వి.ధర్మారెడ్డిని కోరినట్లు సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన భక్తుడు, సామజిక కార్యకర్త గొనపు అప్పన్న తెలిపారు. డైల్ యువర్ టిటిడి ఈఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తిరుమల కొండపై ప్రైవేట్ హెూటల్స్ నియంత్రణ లేకుండా ఎక్కువగా ఉన్నాయని, హెూటల్స్ భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఆలయ పరిసరాల్లో భక్తులు సంచరించే ప్రదేశాల్లో గ్యాస్ సిలిండర్లు ఉపయోగించి ఆహార పదార్థాలు తయారుచేయటం ద్వారా అగ్ని ప్రమాదాలు జరిగి పెద్దఎత్తున నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సమాధానంగా ఈఓ బదులిస్తూ తిరుమల దేవస్థానం పరిధిలో వున్న శ్రీవారి అన్నప్రసాద కేంద్రం, లడ్డు తయారీ, అదేవిధంగా ప్రైవేట్ హెూటల్స్, కొండపైన వుండే నివాస గృహాలకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్యాస్ సిలిండర్లు లేకుండా ఎల్ఎన్‌జి టెక్నాలజీ ద్వారా ఒకే పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయడంద్వారా ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేస్తామని తెలిపారని ఆయన తెలి పారు. అదే విధంగా కొండపైనున్న ప్రైవేట్ హెూటల్స్‌లలో భద్రతా ప్రమా ణాలు పరిశీలనకుగాను అధికారులతో తనిఖీ బృందాలను ఏర్పాటుచేసి నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. అదేవిధంగా తిరుమలలో భక్తులకు ఎదురయ్యే సమస్యలను, అందాల్సిన సౌకర్యాలు, సేవలలో లోపాలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈఓ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జి బెలగాంలో నిర్మాణం చేపడుతున్న శ్రీ కాశి విశ్వనాథ స్వామి ఆలయ నిర్మాణానికి ఇచ్ఛాపురం మహాలక్ష్మి నర్సింగ్ హెూమ్ వైద్యులు ఉలాల కోదండరావు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు శనివారం స్థానిక సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు,ఆలయ కమిటీ సభ్యులకు వైద్యులు ఉలాల కోదండ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ప్రాముఖ్యత పై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల టెక్కలి కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కాశిన నరసింహ మూర్తి ఆధ్వర్యంలో నేటి యువతకు ఉద్యోగ సంపాదనలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఎంప్లోయబిలిటీ స్కిల్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఆంగ్లము పై భయాన్ని విడిచిపెట్టి ఆంగ్లము పై పట్టు సాదించాలన్నారు. నరసింహ మూర్తి మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో ఆంగ్లము యొక్క ఆవశ్యకత ను తెలియజేశారు. అదేవిధంగా ప్రతీ ఒక్క విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఉద్యోగ సాధన నైపుణ్యతలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. కళాశాల ఇంగ్లీష్ విభాగాధిపతి దాకొజు దామోదర రావు మాట్లాడుతూ నేడు జాతీయ మరియు అంతర్జాతీయ ఉద్యోగ మనుగడ కోసం ఆంగ్లం చాలా అవసరం అన్నారు. అనంతరం నరసింహ మూర్తిను కళాశాల డైరెక్టర్ బివిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ శివశంకర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్ విశ్వేశ్వరరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి రజిని అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ హాజరై మాట్లాడుతూ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న మన మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపాలని తెలిపారు. ఈసందర్భంగా సమావేశంలో హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు వారి గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పై క్లుప్తంగా సంబందిత అధికారుచే చర్చించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కొరకు అన్ని శాఖల అధికారులతో చర్చించి వారికి తగు ఆదేశాలు సూచించచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, అనంతరం ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడల పోటీలలో వాలీబాల్ లో గెలిపొందిన రణస్థలం మండలం కొవ్వాడ గ్రామ సచివాలయం క్రీడాకారులకు ట్రోపీని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ టొంపల సీతారాం, మండల ఎంపీడీఓ ఆర్.వి రమణమూర్తి, మండల ఏవో ధనుంజయరావు, మండల వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, మండల సర్పంచులు సంఘం అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వరరావు, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మహంతి చినరామునాయుడు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు స్వేచ్ఛ ఇచ్చాం

పలాస కాశీబుగ్గ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి
రాష్ట్ర మంత్రి డా. సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ వ్యాపారస్తులకు స్వేచ్ఛ కలిగేలా గత ఐదు సంవత్సరాలు వ్యహరించామని మీతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేసుకుని మీ అభివృద్ధికి అడ్డంకులు లేకుండా చేశామని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.శనివారం శ్రీ శ్రీ శ్రీ శ్రీ కాటమ్మతల్లి క్యాజూ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత పాలనలో పలాస కాశీబుగ్గ వ్యాపారులకు ఇబ్బందులు,అల్లుడు గిల్లుడు లాంటి అరాచకాలు ఉండేవని వ్యాపారస్థులు ఎన్నో సందర్భాలలో చెప్పారని అన్నారు.అల్లుడు చర్యలకు విసిగెత్తిపోయి వ్యాపారాలు కూడా మానేయాలని అనుకున్నారని ఆ స్థాయిలో అల్లుడు అరాచకాలు ఉండేవని అన్నారు.కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యే అయ్యాక పలాస కాశీబుగ్గ వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా హాయిగా వ్యాపారాలు చేస్తున్నారన్నారు.గౌతు కుటుంబానికి ట్యాక్సులు కట్టలేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కెటి రోడ్డు విస్తీర్ణానికి జంట పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు సహకరించారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు.ఇందిరా గాంధీ బొమ్మ నుండి మొగిలిపాడు వరకు కూడా విస్తీర్ణం చేపడతామని అన్నారు.గౌతు కుటుంబం అరవై సంవత్సరాలు పాలించి పలాస నియోజకర్గానికి,వ్యాపారులు అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలని అన్నారు.కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేసుకో లేని అసమర్థతతో పాలించారని అన్నారు.గత పాలకులకు చేత కాలేదని కానీ వైకాపా ప్రభుత్వం వచ్చిన ఐదు సంవత్సరాలలో ఏడదిన్నర కాలం కరోనా వెంటాడిన విషయం అందరికి తెలిసిందే.మూడున్నర సంవత్సరాలలో పలాసలో ఎన్నో పనులు చేశామని అన్నారు.ఆర్.ఒ.బి పనులు,కిడ్నీ ఆసుపత్రి, రోడ్ల అభివృద్ధి,వంద కోట్ల రూపాయలతో మంచినీటి పథకం ఇలా ప్రతి విషయంలో కూడా చురుకుగా పనిచేశామని వాటి ఫలితం ప్రతి వ్యాపారస్తులకు తెలుసని అభివృద్ధి అంటే ఇదేనని ప్రతి ఒక్కరికి మీరు చెప్పాలని కోరారు.గౌతు గాతుకాల్లో ప్రైవేటు వ్యక్తులు కొంత మంది మార్కెట్ లో మనపై బురదచల్లాలనే ఆలోచనతో మాట్లాడటం ,సీఎం జగన్ ఎన్నికల్లో గెలవరని,పలాస నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని,ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని,తెలుగుదేశం గెలిచేస్తుందని అసత్య ప్రచారాలు చేస్తున్నారు.అలాంటి వారిని గుర్తించి సరైన సమాధానం మనం చెప్పాలని కోరారు.2014 ఎన్నికల్లో మీ మద్దతు పూర్తిగా అందించాలని కోరారు.అల్లుడు కొంగు చాటు నుండి ఆదేశాలు ఇస్తున్నాడట అని ఎద్దేవా చేశారు.అల్లుడు ఆగడాలను కట్టించి పూర్తిగా పలాస వైపు చూడకుండా తరిమేయాలంటే ప్రతి ఒక్కరూ ముందుకురవాలని కోరారు.వాస్తవాలు గమనించి మన ప్రాంతం మనమే అభివృద్ధి చేసుకునేలా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి సమక్షంలో పార్టీలో చేరిన సుమారు సుమారు డబై మంది యువత. వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి డాక్టర్ సీదిరి.

ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కాటమ్మతల్లి క్యాజూ అసోసియేషన్ పెద్దలు ,సభ్యులు, యువకులతో పాటు ఏఎంసీ చైర్మన్ పీ.వి సతీష్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి,పట్టణ అధ్యక్షులు సింహాచలం, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, విప్ శంకర్ పాండ, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మళ్లా రవి కుమార్, జేసిఎస్ కన్వీనర్ బల్లా శ్రీనివాసరావు, స్పోక్స్ పర్సన్ శిష్టు గోపి,మందస మండలం పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్స్, వార్డు ఇంచార్జులు మరియు తదితరులు పాల్గొన్నారు.

రభి ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయధికారి దానకర్ణుడు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రబీ కాలంలో వేసుకున్న పంటలని కూడా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి దానకర్ణుడు తెలిపారు. రైతులు విధిగా మీ యుక్క ఆర్.బి.కె కేంద్రాలకు వెళ్లి మీ భూమి యొక్క వివరాలు, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబరు ఇచ్చి ఈక్రాప్ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 15 తేది లోపల ఈ పంట నమోదు చేసుకొని ఈకెవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకున్నా రైతులకి మాత్రమే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలు వర్తిస్తాయన్నారు.

అచ్చెన్నకు కళ్ళు దిమ్మతిరిగేటట్లు చేస్తాం

- స్థాయిని దిగజారి తిలక్ ను విమర్శించడం ఇదేనా సంస్కృతి
- వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మండిపాటు

విశాలాంధ్ర-పోలాకి: గతంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అనిస్థితిలో ఉండేవని నేడు ప్రజలకు తేట తెల్లం అయ్యావని జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం గుప్పెడుపేటలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం విలేకరులతో వైద్యశాలలో మాట్లాడారు.వైయస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పేడాడ తిలక్ ను ఖరారు చేసిన అనంతరం కింజరాపు అచ్చెన్నాయుడు చులకనగా మాట్లాడడంపై తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయాలు శాశ్వతం కాదని రాజకీయంలో ఓటమిలు ఎన్నో ఉంటాయని అన్నారు. గతంలో హరిశ్చంద్రపురం నియోజవర్గం నుంచి పోటీ చేసిన ఎర్రంనాయుడు కు టికెట్ లభించలేదని అప్పట్లో ఎన్టీఆర్ చిత్రపటంను కాళ్లతో తొక్కారని బ్యానర్లు చించినట్లు గుర్తు చేశారు. టెక్కలి నియోజకవర్గంకు కొర్ల రేవతిపై ఓటమి చెంది అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో కూడా భారతి పైన కూడా ఓటమి పాలైనట్లు గుర్తు చేసుకోవాలని అచ్చెన్నాయుడును ఉద్దేశించి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావుని వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఇప్పటికీ గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ కూడా ఓటమిపాలైనారని గుర్తు చేశారు. సంవత్సరం అంతా జల్లెడ పట్టిన వైయస్సార్ పార్టీ ఎంపీ అభ్యర్థిని వెతుక్కోలేకపోయారని అచ్చంనాయుడు అనడం సబబు కాదని విమర్శించారు. శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస రావు గెలుపుతో అచ్చెన్నాయుడుకు దిమ్మతిరిగేటట్లు చేస్తామని కృష్ణదాస్ హెచ్చరించారు. ఎర్రంనాయుడు పేరుతో రాజకీయాలు చేసి స్థానం నిలుపుకొని ప్రస్తుతం నీచ రాజకీయాలు చేయవద్దని చెప్పారు. రాజకీయాలలో విమర్శలకు తావివ్వొద్దని హుందాతనంతో ప్రజల ముంగిట ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పోలాకి మండల పరిషత్ అధ్యక్షులు ముద్దాడ దమయంతి బైరగినాయుడు పోలాకి మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణారావు ఉన్నారు.

మహిళలకు ఆసరాగా నిలబడ్డ జగనన్నకు వెన్నుదన్నుగా నిలవండి

- మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: గత నాలుగున్నర సంవత్సరాల పైబడి జగనన్న పాలనలో మహిళలకు ఆసరాగా నిలబడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి రానున్న ఎన్నికల్లో మహిళలే వెన్నుదన్నుగానే నిలబడి మళ్లీ గెలిపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సారవకోట మండలం బుడితి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో జరిగిన వైయస్సార్ ఆసరా 4 వ విడత సంబరాలు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ స్వర్ణయుగం నడుస్తుందన్నారు. ఎన్నికల వేల పార్టీలన్నీ గుంపులుగా జతకడుతున్నాయని, మీ మహిళలే జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాలన్నారు. ప్రతీ మహిళా సైనికురాలుగా మారి,జగనన్నను రక్షించుకోవాలని, సంక్షేమ పథకాలు సక్రమంగా కొనసాగించాలంటే... మళ్లీ జగనన్న ను గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రికి మీరు ఏమిచ్చి రుణం తీర్చుకోలేరని, ఒక్క ఓటు చల్లని గాలిని ఇస్తున్న ఫ్యాన్ గుర్తు పై వేసి జగనన్నను గెలుపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యలి మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా.. సామాజికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రికి మహిళలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు హడావుడి చేసి.. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని వారి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. ముఖ్యమంత్రి ఎవ్వరినీ నమ్మడం లేదని... తాను మేలుచేసిన మహిళలనే నమ్ముకుని ఎన్నికలకు సిద్ధం అవుతున్నారని.. అయిన నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. అనంతరం లివైఎస్సార్ ఆసరా లబ్ధిదారులకు చెక్కు ను పంపిణీ చేశారు అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.లి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీక్రిష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు గొల్లంకి వెంకట్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, మండల జెసిఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గునుపురం రామారావు, సారవకోట మండలం సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్

విశాలాంధ్ర-రణస్థలం : రానున్న ఎన్నికల్లో ఎచ్చెర్ల నియోజకవర్గంలో బిజెపి గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, శక్తి కేంద్రాల ప్రతినిధులు పని చేయాలని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని బంటుపల్లి పంచాయతీ నడుకుదిటిపాలెం లో బూత్ కన్వీనర్లు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్ ల సమావేశం బిజెపి విజయనగరం పార్లమెంటరి అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న పథకాలనే రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నట్లు సిగ్గులేకుండా డప్పుకొట్టుకుంటుందన్నారు. ఈసారి బిజెపికి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు చేయలేని పెండింగ్ పనులు మడ్డువలస, తోటపల్లి కాలువ పనులు పూర్తి చేయటం, డిగ్రీ చదివిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ, ఉపాధి అవకాసాలు కల్పించటం, రోడ్ల పనులు పూర్తి చేస్తానన్నారు. అదేవిదంగా కేంద్రం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అప్రూలైన్ ప్రతీ ఒక్కరికి అందిస్తానన్నారు. బిజెపి గెలుపుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం కన్వీనర్ ఎన్. రజని, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, నాయకులు శంబర లక్ష్మి నరసింహ శర్మ, ఎస్. నాగేశ్వరరావు, భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, వి.వి.రామరాజు, ఇజ్జాడ శ్రీనివాసరావు, బొబ్బిలి శ్రీను, రాజేష్ వర్మ, అల్లూరి రామకృష్ణ రాజు, బూర్లె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీగల నాభర్తని ఏసీబీ కేసులో ఇరికించారు

విశాలాంధ్ర-ఆమదాలవలస : తన భర్త ఏసిటీఓ నూక కిషోర్కుమార్ను కావాలనే ఏసిబీ కేసులో ఇరికించారని ఆయన భార్య నూక వెంకటపద్మ వాపోయారు. ఆయన నిజాయితీకి నిలువెత్తు ఆదర్శమని తెలిపారు. ఏసీబీ అధికారులు బలవంతంగా కేసులో ఇరికించి, మా ఆయనని పట్టుకున్నట్టు తెలిపారు. శనివారం ఆముదాలవలస మండలంలోని తన నివాసం కనుగులవలస గ్రామంలో విలేకరులవద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మాపిల్లలు ఇలాంటివి చూసిన ప్పుడు వాళ్ళ మనస్తత్వం భవిష్యత్తులో ఎలా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసిటీవో టేబుల్ మీద డబ్బులు పెట్టేసి బలవంతంగా కేసు బుక్ చేశారని, కిషోర్కుమార్కి నోటిసు, అసిస్టెంట్, పన్ను వసూలుచేసే అధికారం జియస్టి చట్టపరంగాలేదని సిటీఓ ఆ పై అధికారులకు మాత్రమే వుందని, ఫిర్యాదుదారుని పనిచేసే అధికారం కూడా జియస్టిఓ అయినా కిషోర్ కుమార్కి జియస్టి చట్టప్రకారం లేదని ఆమె వివరించారు. రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవాలి కదా అతను డబ్బులు ముట్టుకోనప్పుడు రెడ్ హ్యాండెడ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తాను అక్కడి వ్యాపారులందర్నీ, ఉద్యోగులని, పలాసలో కలిశానని, ఒక్కరు కూడా తన భర్త మీద చిన్న ఆరోపణ కూడా చేయలేదని తెలిపారు. కావాలనే ఇరికించిన విషయం ఇక్కడ ఇప్పుడు స్పష్టం అవుతుందన్నారు. నిజాయతీ అధికారిగా పేరుగాంచిన కిషోర్ కుమార్ను దోషిగా చిత్రీకరించారని ఆవేదన చెందుతున్నారు. కిషోర్కుమార్ని పావుగా మార్చారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు అని అన్నారు. ఈ కేసులో ఇరికించారని కుటుంబ సభ్యులు సయితం ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటపడే అవకశం ఉంది అని కనుగులవలస గ్రామస్తులు అంటున్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారులకు టీషర్ట్లు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి ఉషోదయ షటిల్ బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులకు కవిటి గ్రామానికి చెందిన పాండవ రామారావు ఆర్థిక సహకారంతో 20 మంది క్రీడాకారులకు టీ షర్ట్ లు పంపిణీ ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్ర శేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండవ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు దాతలు ఏకరూప క్రీడా దుస్తులు పంపిణీ చేయడం ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ అంపైర్,సీఈఓ,సంపతిరావు సూరి బాబు,ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చల్లా రమేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి ప్రసాద్, ఆరంగి మధు, తమారాల జయరామ్, పొల్లాయి ఉమామహేశ్వర రావు, దిలీప్, ఫైనాన్స్ ప్రసాద్, విశ్వ నాథం, తుంగాన శరత్, కృష్ణరావు, బ్యాట్మింటన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా కొండలరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మెళియాపుట్టి మండల ఎంపిడిఓగా కొండలరావు పదవీ బాధ్యతలను శనివారం నాడు స్వీకరించారు. ఎన్నికల జరగనున్న క్రమంలోఅధికారులను ఎన్నికల కమిషన్ స్థాన చలనం చేస్తున్న నేపద్యంలోమండలంలో ఎంపీడీవోగా పని చేసిన చంద్రకుమారిను వేరే జిల్లాకు ఇటీవల బదిలీ చేయగా వేరే జిల్లా అనకాపల్లి నుంచి కే.ఎస్ కొండలరావు శనివారంనాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి చేరుకొని పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఎంపిడిఓ గా జాయిన్ అయిన ఆయనను పలువురు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ఆయనను కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శులు శివాజీ, అప్పారావు తదితరులున్నారు.

వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికి న్యాయం

- జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందని జడ్పీ చైర్పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం గడప గడపకు మనప్రభుత్వం 277వ రోజు కార్యక్రమంలో భాగంగా కవిటి-3 గ్రామ సచివాలయం పరిధిలోగల పెద్ద మెళియాపుట్టుగ, బల్లయ్యర గోవిందపుట్టుగ, పెద్దయ్యర గోవిందపుట్టుగ, చిన్నయ్యరగోవిందపుట్టుగ, పొడియా పుట్టుగ, డొంక పుట్టుగ గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు .ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు ప్రభుత్వ విధానాలు, గత ప్రభుత్వం ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటంతొపాటు ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని, అక్కడికి అక్కడే సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, కవిటి మేజర్ పంచాయతి సర్పంచ్ పూడి లక్ష్మణ రావు, మండల కోప్షణ్ సభ్యులు పాండవ చంద్ర శేఖర్, కవిటి 1,2,3 ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, హేమలత ధర్మారావు,మానెక శంకర్ ప్రాధాన్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5న అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామివారి హుండీ లెక్కింపు

సహాయ కమీషనర్ వి.హరి సూర్య ప్రకాష్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను ఫిబ్రవరి 05, సోమవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు శనివారం సహాయ కమీషనర్ వి.హరి సూర్య ప్రకాష్ ఒక ప్రకటన జారీ చేశారు.

తహసిల్దార్గా ఎం.లక్ష్మి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కవిటి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కవిటి మండలం నూతన తహసిల్దార్ గా ఎం లక్ష్మీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో తహసిల్దార్ గా విధులు చేపట్టి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీపై కవిటి తహసిల్దారుగా విధుల్లో చేరారు. గతంలో తాసిల్దారుగా విధులు నిర్వహించిన పి శేఖర్ విజయనగరం తహసిల్దార్ గా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ లక్ష్మి కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గురుగుబెల్లి కిరణ్కుమార్

- డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం
- రాష్ట్ర అధ్యక్షులు జోషఫ్ కిషోర్.

విశాలాంధ్ర-శ్రీకాకుళం: డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (ర. 69/21) నిన్న జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్రంలో అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం అయినది. తన సేవలు అసోసియేషన్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అందుకోసం నిరంతరం శ్రమించే కిరణ్ కుమార్ సేవలు వినియోగించుకోవడం ఎంతో అవసరమని అందుకే రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదించిన మరోక్షణం అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో అసోసియేషన్ బలపడటానికి, అభివృద్ధి చేయడానికి ఆయన సేవలు ఎంతో అవసరమని అందుకే ఆయనను రాష్ట్ర కమిటీలోకి తీసుకోవాలని సమితి నిర్ణయించిమదని రాష్ట్ర అధ్యక్షులు జోసెఫ్ కిషోర్ అన్నారు. సచివాలయ ఉద్యోగులకు ఎక్కడ సమస్య ఉన్నా తన సమస్యగా భావించి నిరంతరం సంఘ సేవలో మునిగి తేలుతున్న కిరణ్ కుమార్ ను రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవటం అసోసియేషన్ కి ఎంతో ఉపయోగం అని సంఘ సభ్యులుఉ భావిస్తున్నారని రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని రాష్ట్ర కమిటీ నాకు ఇచ్చిన బాధ్యతను అత్యంత బాధ్యతతో నిర్వహిస్తానని, అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వానికి రాష్ట్రంలో ఉన్న అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీతో పా వివిధ జిల్లాలనుండి అసోషియేషన్ రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

నీతి వంతమైన పాలన సచివాలయాలతోనే : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయవ్యవస్థ, గ్రామవాలంటీర్ల వ్యవస్థ తోనే నీతి నిజాయితీ పారదర్శికత పాలన అందిస్తున్నారని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం హిరమండలం 1 నూతన సచివాలయభవనం ను ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిధి గా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ మనదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు లేవన్నారు. ఇచ్చిన హామీలను ఇవ్వని హామీలను పారదర్శకంగా అమలు చేస్తున్న సీఎం ను మళ్ళీ మళ్ళీ సీఎం ను చేద్దామని కొనియాడారు. వైస్సార్సీపీ నాయకులు ప్రమేయం లేకుండా అర్హత ఉంటే చాలు పథకాలన్నీ ఇంట్లో కి వచ్చి చేరుతున్నాయని పాతపట్నం లో నేను ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నా మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిపించండని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఎమ్మెల్యే వెంట మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ ఎవి సురేష్, ఉప సర్పంచ్ వి బాలరాజు, వైస్సార్సీపీ నాయకులు సత్తి వీర్రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు, ఈఓ ఏ నర్సింగ్ రావు, ఎంపీడీఓ స్వరూప రాణి, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును ఈఈ, ఏఈలు పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంక్ను జిల్లా ఇంజనీరింగ్ అధికారులు ఈ.ఈ, ఏఈ లు సందర్శించడం జరిగింది. వాటర్ ట్యాంకు ఎటువంటి ఇబ్బంది లేదని, ఇంకా 15 సంవత్సరములు వాటర్ ట్యాంక్ యొక్క లైఫ్ ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న రిపేర్ వర్క్ లు వీలైనంత తొందరగా చేస్తామని కాబట్టి మీ గ్రామానికి ఎటువంటి ఇబ్బంది లేదని భరోసా ఇచ్చారు.

'తిప్పన'కు జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మండలంలో టి. బరంపురం గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారులు తిప్పన ధనుంజయ రెడ్డి జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ విశ్వకర్మ సేవా ఫౌండేషన్లు సంయుక్తంగా స్వామి వివేకానంద-సుభాష్ చంద్రబోస్ల జయంతోత్సవాల సందర్భంగా ప్రదానం చేయనున్న అవార్డు ధనుంజయకు వరించడం పట్ల కళాకారులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కోలాటం, జానపద, పండరి భజన రంగంలో చేస్తున్న విశిష్టమైన కృషి తెలుగు వెలుగు విశిష్ట కళారత్న జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వహణ కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావు, కో-ఆర్డినేటర్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్కుమార్ ఆచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

వెబ్ కాస్టింగ్ సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : బి. పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియోజకవర్గంలో వున్న 309 పోలింగ్ కేంద్రం బూత్ లెవెల్ అధికారులతో రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు. అందులో తే 22.01.2023 ది ప్రచురణ చేసిన తుది జాబితాలో లోపాలు గూర్చి, పోలింగ్ కేంద్రం సదుపాయాలు గూర్చి, వెబ్కాస్టింగ్ గూర్చి సమావేశం డీటీ శ్రీనివాసరావు నిర్వహించారు.

సి.బి.ఎస్.ఈ ప్రాక్టికల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సీబీఎస్ఈ విద్యా సంస్థ జ్ఞాన భారతి సీనియర్ సెకండరీ పాఠశాలల్లో శనివారం నుండి 12వ తరగతి విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభమైయ్యాయి. పాఠశాల సెక్రటరీ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో సీబీఎస్సీ సీనియర్ సెకండరీ విద్యారులు బయాలజీ ప్రాక్టికల్స్లో పాల్గొన్నారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వి.రమణ మూర్తి, ప్రిన్సిపల్ ఐ.బీ పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, హెచ్.ఎం. రషీద సుల్తానా, ఇతర అధ్యాపక బృందం పర్యవేక్షించారు.